దుర్గాదేవి విగ్రహాల శోభాయాత్ర, నిమజ్జనం

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ఆదివారం దుర్గామాత విగ్రహాల నిమజ్జన వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. మండపాల వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్


సూర్యాపేటలో దుర్గామాత శోభాయాత్ర


తిరుమలగిరిలో దుర్గామాత శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


జాజిరెడ్డిగూడెంలో..


మద్దిరాల: కుక్కడంలో విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు


పెన్‌పహాడ్ : అనంతారంలో..


అర్వపల్లిలో..


నూతనకల్ : ఎర్రపహాడ్‌లో..


తిరుమలగిరిలో దుర్గామాత వద్ద పూజలు..

క్లుప్తంగా

హైకోర్టు ఏజీపీకి సన్మానం


ఏజీపీని సన్మానిస్తున్న స్థానికులు

అర్వపల్లి : రవాణా, రోడ్లు భవనాల శాఖకు సంబంధించి రాష్ట్ర హైకోర్టు ఏజీపీగా నియమితులైన రామన్నగూడెంతండాకు చెందిన న్యాయవాది రమావత్ పూల్‌సింగ్‌నాయక్‌ను ఆదివారం అర్వపల్లిలో స్థానికులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దిర్శనపు కృష్ణమూర్తి, రమావత్ శంకర్, దడిపెల్లి వెంకట్, చీదరి సురేష్, కోమారి మల్లయ్య, రమావత్ లాల్, సంతు పాల్గొన్నారు.

15 నుంచి టీకాలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా ఈ నెల 15 నుంచి వచ్చే నెల 14 వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రైతులు అందుబాటులో ఉండి తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వెంకటేశ్వర్లుకు సన్మానం

కోదాడరూరల్ : కోదాడ సబ్‌కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా సిలివేరు వెంకటేశ్వర్లు ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను శాలివాహన సంఘం నాయకులు, పలువురు అధికారులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చలిగంటి రామారావు, మామిడి రామారావు, చలిగంటి నర్సయ్య, రాజయ్య, లక్ష్మణ్, మురళీ, వెంకయ్య, దామోదర్, సూర్యనారాయణ, హేమలత, వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

వేలంలో దుర్గామాత చీరను దక్కించుకున్న ముస్లింలు


దుర్గామాత చీరను వేలంపాటలో పొందిన ముస్లింలు

తుంగతుర్తి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నారంలో దుర్గామాత వద్ద నిర్వహించిన వేలంపాటలో ముస్లింలు ఎండీ సిద్ధిక్ భాష, ఆజంఆలీ అమ్మవారి చీరలను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కుంచాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బుర్ర శ్రీనివాస్, దొంగరి గోవర్ధన్, సత్యనారాయణ, పోతరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమావేశం


సమావేశమైన పూర్వ విద్యార్థులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆదివారం పూర్వ విద్యార్థులు సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలలో సైన్స్‌ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని, స్పోకెన్ ఇంగ్లిష్ కోసం ప్రత్యేక ఉపాధ్యాయుడిని నియమించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి పిల్లలను ప్రైవేట్‌కు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపేలా కృషి చేస్తామని తీర్మానించారు. కార్యక్రమంలో బింగి కృష్ణమూర్తి, ఎల్లెంల కొమిరెల్లి, అక్కులు, శ్రీశైలం, వెంకటనారాయణ, సోమశేఖర్, శ్రీనివా స్, సత్తయ్య, నరహరి, శేఖర్, నరేష్, శ్రీనివాస్, రాజు, శివ, వెంకన్న, వీరయ్య, జగన్నాథం పాల్గొన్నారు.

ఓసీ కుల గణన చేపట్టాలి

తుంగతుర్తి : రాష్ట్రం ప్రభుత్వం బీసీల కుల గణనతో పాటు ఓసీల కుల గణన చేపట్టాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా పొలిటికల్ చైర్మన్ తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల కుల గణనతో పాటు ఓసీ కులాలకు చెందిన వైశ్య, రెడ్డి, కమ్మ, వెలమ, బ్రాహ్మణులకు కూడా కులగణన నిర్వహించాలన్నారు. కులగణనతో పాటే ఆర్థిక, రాజకీయ పరిస్థితిని కూడా సేకరించాలని, వారి పరిస్థితిని బట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఆయనతో పాటు ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

20న ఐలమ్మ విగ్రహావిష్కరణ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో ఈ నెల 20న శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి రజక సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు సంఘం బాధ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎల్లన్న మృతికి సంతాపం

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు రింగు ఎల్లన్న శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, ఆ పార్టీ నాయకులు ఆదివారం మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంటా నాగయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, నాయకులు తడకమళ్ల సంజీవ, యానాల సుధాకర్‌రెడ్డి, సంపెట కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


మద్దిరాల : గోరెంట్లలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

మద్దిరాల : గోరెంట్ల గ్రామంలో 1989–1990 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు గుండాల లింగయ్య, వారాల నాగేశ్వర్‌రావు, తోట యాదగిరి,వెవెంకన్న, శ్రీను, కసన్య, శ్రీనివాస్, కన్న వీరన్న, మాధవి, లక్ష్మి, నిర్మల, సురేఖ, సుహాసిని పాల్గొన్నారు.


తుంగతుర్తి : తూర్పుగూడెంలో..

తుంగతుర్తి : మండల పరిధిలోని తుర్పుగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లలో 2001–2002 టెన్త్ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఆనాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, హజారి జగ్గయ్య, పాలవెల్లి వెంకన్న, రవి, పురుషోత్తం, చలపతిరెడ్డి, పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, రమేష్, మహేష్, ఉపేందర్, శ్రీకాంత్, వేణు, బయన్న, సిద్ధార్థ, మధు, ప్రవీణ్, మురళి, సుమలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని పస్తాల జెడ్పీహెచ్‌ఎస్‌లో 2002–2003 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్నానాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం ఆనాడు తమకు విద్యాబోధన చేసిన గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మురళి, శ్రీను, రమేష్, వీరస్వామి, అంజయ్య, నవీన్, కృష్ణ, నర్సయ్య, మారయ్య, కర్ణాకర్, రవికుమార్, సతీష్, మావి, యాకలక్ష్మి, రాజేశ్వరి, ధనమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


నాగారం : పసునూర్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అర్వపల్లి ఆలయంలో పూజలు

అర్వపల్లి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి డాక్టర్ బోయలపల్లి రేఖ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆలయంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో శేఖర్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో దడ్వాయిలుగా పని చేస్తున్న వారిని ప్రభుత్వం స్కిల్ వర్కర్స్‌గా గుర్తించి, నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమించాలని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు సంకెపల్లి సుధీర్‌రెడ్డికి తిరుమలగిరిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దడ్వాయిల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దడ్వాయి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంజి సోమలింగం, రమేష్‌రెడ్డి, హఫీజ్ పాల్గొన్నారు.

రతన్‌టాటాకు నివాళి


నివాళులర్పిస్తున్న ప్రముఖులు

కోదాడరూరల్ : పట్టణంలోని పబ్లిక్‌క్లబ్‌లో రతన్‌టాటా మృతి పట్ల పలువురు పట్టణ ప్రముఖులు ఆదివారం నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. భారతదేశం ఓ వ్యాపార దిగ్గజాన్ని కోల్పోయిందని, వ్యాపార రంగంలో ప్రతిఒక్కరూ రతన్‌టాటాను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. రతన్‌టాటా వ్యాపారంలో నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థంతో పనిచేసి లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని, కోట్ల మంది ప్రజలకు సేవ చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ముత్తవరపు పాండురంగారావు, శ్రీరామకవచం వెంకటేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, రావెళ్ల సీతారామయ్య, భారతరెడ్డి, సత్యబాబు, మేకల వెంకట్రావు, బొల్లు రాంబాబు, సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, ఎస్‌ఆర్‌కే మూర్తి, నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో సామూహిక విందు


ముస్లింలు, క్రైస్తవులతో కలిసి భోజనం చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : దసరాను పురస్కరించుకుని సూర్యాపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లింలు, క్రైస్తవలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి శనివారం సామూహిక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో కలిసి విందు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సర్వమతాల సారాంశం మానవత్వమేనన్నారు. మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు యావత్ దేశానికే ఆదర్శమని చెప్పారు. ఉద్యమ సమయంలోనే ఐక్యతను చాటిన ఘనుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రధాన పండుగలకు కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించడంతో ఐక్యతతో వేడుకలు జరుపుకున్నామని చెప్పారు. కార్యక్రమంలో ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

నేపాల్‌రెడ్డి, లింగయ్య ఆశయసాధనకు కృషి చేయాలి


నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

నాగారం : విద్యార్థుల సమస్యలపై పోరాడి ప్రాణాలర్పించిన విద్యార్థి ఉద్యమ వీరులు యానాల నేపాల్‌రెడ్డి, దిండిగల్ లింగయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. నేపాల్‌రెడ్డి, లింగయ్యల 44వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం డి.కొత్తపల్లి స్టేజీ వద్ద వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్మారక స్థూపాల వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబొయిన కిరణ్, అరుణోదయ నాయకుడు తడకమళ్ల సంజీవ, న్యూడెమోక్రసీ నాయకులు యనాల సుధాకర్‌రెడ్డి, సంపేట కృష్ణమూర్తి, బయ్యం లింగయ్య, హేమలత, పెరమళ్ల సత్తయ్య, దండొాలు ధనంజయ్య, కాసం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

నడిగూడెం : దసరాను పురస్కరించుకొని మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కబడ్డీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి నడిగూడెం, ద్వితీయ బహుమతి శ్రీరంగాపురం, తృతీయ బహుమతి తెల్లబల్లి, నాలుగో బహుమతి బృందావనపురం గ్రామాలు గెలుచుకున్నాయి. అనంతరం విజేతలకు నిర్వాహకులు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పందిరి వెంకటరెడ్డి, పుట్టా రమేష్, దున్నా శ్రీను, ఏపూరి సుదీర్, పసుపులేటి శ్రీనివాస్, పల్లపు శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీకాంత్, ఎలుగూరి నాగరాజు, హబీబుద్దీన్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

కోదాడరూరల్ : మండల పరిధిలోని దోరకుంటలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న 300మంది మహిళలకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చౌడం హనుమంతరావు రూ.లక్ష విలువ చేసే బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధిక సంఖ్యలో మహిళలు ముందుకురావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో గద్దల వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, ఏసోబ్, సోందు, శ్రీరామ్, భద్రయ్య, యాదయ్య, నరేందర్, మాలిక్, శ్రీను, సత్యనారాయణ, మహిళలు ఉన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళి


అర్వపల్లిలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు


నూతనకల్‌లో..

అర్వపల్లి : మానవ హక్కుల నేత ప్రొఫెసర్ సాయిబాబాకు అర్వపల్లిలో ఆదివారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం వారు మాటాడుతూ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పెద్దలింగయ్య, సంజీవ, నర్సిరెడ్డి, బయ్యన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రొఫెసర్ సాయిబాబా మృతికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. ఆదివారం చిల్పకుంట్లలో సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు పెద్దింటి రంగారెడ్డి, జక్కుల మల్లయ్య, క్రాంతికుమార్, చీమల సోమయ్య, కూసు ఉప్పలయ్య, పులుసు సోమయ్య, పరమేష్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ప్రజాస్వామిక వాది, ప్రొఫెసర్ సాయిబాబా మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కులుకుంట్ల సైదులు, అరుణోదయ జిల్లా కార్యదర్శి కంచనపల్లి సైదులు అన్నారు. ఆదివారం ఏపూరులో సాయిబాబా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి వెంకన్న, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు శ్రీను, బండి రవి, వీరబోయిన లింగయ్య, పవన్ పాల్గొన్నారు.

గ్రామస్తులకు బెడ్‌షీట్ల పంపిణీ

మోతె : సర్వారం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ మిక్కిలినేని ఇందిరపురుషోత్తరావు కుమారుడైన మిక్కిలినేని కృష్ణ కిరీటి దసరా పండుగ కానుకగా గ్రామస్తులందరికీ శనివారం దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడారు. 10 ఏళ్ల నుంచి గ్రామస్తులందరికీ ఏదో ఒక రూపెనా సహకారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఏలూరి కోటేశ్వరరావు, మేకల గురుకృష్ణ, గ్రామస్తులు గద్దె గణేష్, చందుపట్ల నాగయ్య, నల్లాల శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో శనివారం విజయదశమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం పాల పిట్టను దర్శనం చేసుకున్నారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


సూర్యాపేటటౌన్ : జమ్మి పూజలో పాల్గొని కోర్కెల చీటి రాస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, కుటుంబ సభ్యులు


నాగారం : పస్తాలలో..


ఆత్మకూరులో చెన్నకేశవ స్వామి విగ్రహాన్ని ఊరేగిస్తున్న అర్చకులు, భక్తులు


సూర్యాపేటటౌన్ : వేడుకల్లో పాల్గొన్న ప్రజలు


అర్వపల్లి : కొమ్మాలలో..


తిరుమలగిరిలో..


పెన్‌పహాడ్‌లో..


సూర్యాపేటటౌన్ : పూజలో పాల్గొన్న టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రమేష్‌రెడ్డి, తదితరులు